Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# జాషువా కవిత్వంలో ప్రకృతి వర్ణన

కురవ సరోజినీ దేవి,ఎం.ఏ.,టి.పి.టి.,
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జడ్.పి. హైస్కూల్, ఆరెకల్ (పోస్టు)
ఆదోని (మండలం), కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్,
Mobile: 94938 50565

**ఉపోద్ఘాతం:-**

ఆధునికాంధ్ర సాహిత్యంలో నవయుగకవి చక్రవర్తి శ్రీ గుర్రం జాషువాగారికి, ఆయన కవిత్వానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. లలిత సౌకుమార్యాలతో, అనల్పకల్పనా వైభవంతో, శిల్ప సౌందర్యంతో, సహజ వైవిధ్యంతో జాషువా కవిత్వం ఒప్పారింది. భావుకతకు తగిన భావన, భావనను అభివ్యక్తీకరించే భాష సహజ సుందరమై, అనన్య సామాన్యమై అలరారుతుంటాయి. తద్వారా జాషువా వర్తనం వైదగ్ధ్యం స్పష్టమవుతుంది.

జాషువాకు ప్రకృతి ఆత్మబంధువుగా, గురువుగా, తల్లిగా స్నేహితునిగా తోడు నిలిచింది. ఆయన తన జీవితంలో సంఘ బహిష్కారానికి గురైన సమయంలో జంతువులు, కొండలు, కోనలు, పిట్టలు ఆత్మీయులైనాయి. ప్రకృతి పరిశీలన, జీవకారుణ్యసంబంధం, తరువాత జీవితమంతా ఆయన్ని ప్రభావితం చేశాయి. అవే ఆయన కవితకు స్ఫోరకాలయ్యాయి. ప్రకృతి సామాజిక కళ్యాణానికి వినియోగించాలనేది జాషువా ఆకాంక్ష.

**సారాంశం:-**

**గమనించినాడ చక్కనివన్నియుల తోడ**
**విహరించు బహుకోటి విహగ చరిత**
**సాకినాడను తమాషాకోసమై కాక**
**ముంగిపిల్లల గన్న బుడతలట్లు**
**చదువుకొన్నాడను సాలీనిగూటిలో**
**దాగిన గాంధీ కథానకంబు**
**ఆకళించిత రవంతన్న దానముచేసి**
**శ్వానంబులందున్న స్వామిభక్తి**
**మేటిజన్మంబునాదని మిట్టి పడెయు**
**మానవునికన్న శాంతి సంపాదనమున**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**జంతుజాలంబు మెరుగన్న సత్యమింత**
**బోధపడ్డది పదివేల గాథలేల.**

"ఆలోచించి, మాట్లాడి, మంచిచెడుల వివక్షింత జ్ఞానం గల మానవులకన్న శాంతి సంపాదనలో జంతుజాలమే మెరుగన్న సత్యం" చిన్ననాడే ఆయనలో స్థిరపడింది. సృష్టిలోని నిమ్నోన్నతాలను, బాగోగులను తులనాత్మకంగా ఆ బాల్యదశలోనే ఆయన పరిశీలించాడు. తనలోని భావుకతను పెంచి, కవిగా ఆయన స్థిరపడడానికి దోహదం కలిగించిన ప్రకృతి పరిశీలనకు పునాదులు బాల్యంలోనే రూపొందాయి. ప్రకృతికి సంబంధించి జాషువా వర్ణనలు చిలకపలుకుల్లాగాక జీవితానుభవంలో నుండి వెలువడి నందువల్ల రసాత్మకమై పాఠకుల మనసులను దోచుకుంటున్నాయి.

మానవ ప్రకృతిలో అడుగడుగునా నెలకొన్న అసమానతా దృక్పథంతో తనచుట్టూవున్న చెట్టు, పుట్ట, పిట్ట మొదలైనవాటిని పరిశీలించాడు. మానవుని హృదయంలో గూడుకట్టుకున్న హింసాభావాలు, కులమత విద్వేషాలు నిరసించడానికి జాషువా ప్రకృతిని ప్రతీకగా గ్రహించి "ఉచ్చ నీచత్వములకు జేయూతలొసగు చంద్ర సూర్యులతోడ మత్సరము నెఱపి సౌందర్యమును గావుపట్టి మ్రింగి సమత బోధింతు" నంధకారమును "చీకటి" ఖండికలో అభినుతించాడు. సమరోన్ముఖమైన ప్రపంచ రాజ్యాల "హడావిడి"ని "అశుభ చిహ్నిత"మైన నిశీధంగా "అర్ధరాత్రము"లో సంభావించాడు. హింసాయుతమైన యుద్ధ మేఘాలు మానవహృదయాకాశంలో క్రమ్మిన "నీలి మబ్బులు"గా భావించాడు. అంతేకాదు స్వయంవరము ఖండ కావ్యంలో హిమగిరి యాత్రలో ప్రకృతి ఘోషించే సమతా సందేశాన్ని వినిపించాడు.

**అద్రి నెత్తాలమధువు నాప్యాయనముగ**
**క్రోలు చున్నది యెలుగు నీగ్రోకులంబు**
**మంచుకొండల శ్వేత సామ్రాజ్యఫలము**
**నమత లభియింతు వర్ణభేదములేక.**

ఇట జాషువా మానవ ప్రకృతిలో లేని సమతా భావం అరణ్యప్రకృతిలో ఉన్నట్లు ద్యోతకపరచారు. కోకిలను వర్ణిస్తూ "సరసరసాల నూతన కిసాలయ భోజన మారగించి సుందర తర మల్లికాకుసుమ ధామమ్ము లన్మకరంద నిర్ఝరాంతముల దానమాడుచు" అని అవ్యక్తమధురాలాపన చేసే కోకిలను వర్ణించారు. సాలీడు గూటిని వర్ణిస్తూ "అడ తనమును మగతనమమరియున్న చిన్న సాలీడు పిల్లలజేసికొనుచు కట్టుకున్నాడు సన్నని పట్టు పంచ" అని సాలీడులో ఆడమగ తనాలు మేళవించాయని పట్టుపంచ తయారీలో వేయిరాట్నాల గరిమ ఇమిడియున్నదని ఖద్దరు రాట్నానికి సాలీని ముడిపెట్టి చమత్కరించాడు.

పంచభూతాలు పరమాత్ముని ప్రసాదాలు. అవిభూలోక వాసుల వినియోగార్ధం సృష్టించబడ్డాయి. అవివారి స్థిరాస్థులు, ఇంకొకరు మార్చరానివి. అట్టి వానిని భేదభావాలు లేకుండా అందరూ సమంగా, సమగ్రంగా అనుభవించడం ప్రకృతి ధర్మమని చెప్తూ...

**జలముల్, వాయువు, నగ్నియున్, బరమరాజన్యుండు భూలోక వా**
**నులకుంబంచి యొసంగిపోయిన స్థిరాస్థుల్, స్పృశ్యతాస్పృశ్యతల్**
**కులగోత్రాలు ప్రపంచ నభ్యతకు సిగ్గుంజేటు జుమ్మిమ్మహా**
**కలుషంబెల్ల మహా పదార్థములకున్ గల్పింతు రల్పాశయుల్.**

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అని విశ్వసూత్రానికి భంగం కలిగిస్తూ స్వార్థపరులు, అల్పాశయులు ప్రపంచ సభ్యతకే సిగ్గుచేటుగా పరిణమించిన కులగోత్రాలు రంగును ఈ ప్రకృతి శక్తులకు పులిమి, బలహీనులనోరు కొడుతున్నారని వివరించారు.

తన కవితాలక్షణాలను ప్రకృతిలో జోడించి ఆవిష్కరించారు.

మదమరాళంబుల కుదురైన నడకలో

**రాణించు సహజంబు రాజసంబు**
**కదనుద్రొక్కు గుఱ్ఱాల గర్వంపు మెడలు వం**
**పుల నుట్టిపడు కులకుల పసందు**
**నెలకూనలంటని నిండు జవ్వనికుచ**
**ద్వయినేలు వలరాచవాని బిగువు**
**కలికి గులాబి మొగ్గలమీది విశ్వమో**
**హనమైన సున్నితమైన మెదుపు**
**మధుర రసమును గడుపున మాటుకొన్న**
**ద్రాక్షఫలగుచ్ఛముల యందములతూగు**
**వరకవీంద్రుని కావ్య ప్రవంచమందు**
**బ్రతిపదంబున మదికి దర్శనమొసంగు.**

మదమరాళంబుల కుదురైన నడకలోని సమగతి, కదనుద్రొక్కు గుఱ్ఱాల గర్వంపు మెడల వంపులనుట్టి పడు కులుకుల పసందులో వక్రోక్తి, నెలకూనలంటని నిండు జవ్వనికుచద్వయి బిగువులోని ప్రౌఢిమ, గులాబి మొగ్గలమీది సున్నితమైన మెదుపులో ప్రతిఫలింపచేసిన మార్దవం, ద్రాక్షఫలగుచ్ఛములోని మాధుర్యం, మొదలైన లక్షణాలు వరకవీంద్రుని కావ్య ప్రపంచంలో ప్రతిపదంలో దర్శనమిస్తాయని మనకు దర్శింపచేసాడు.

ఫిరదౌసి కావ్యంలో అనంతమైన ఈశ్వరశక్తిని దర్శించడానికి ప్రకృతిని ఒక దర్పణంగా సంభావించాడు.

**సంజకెంజాయలో జలకంబు సవరించి**
**పఱతెంచు సూర్యబింబమ్ములోన**
**పదునాఱు దినముల పఱువు వచ్చిననాటి**
**చంద్రుని ధవళహాసములలోన**
**పూలతోటల తోడ ముద్దు ముచ్చటసెప్పి**
**చెఱలాడు మొలక తెమ్మెరలలోన**
**నీలమేఘంబుల నెఱియలలో గుల్కి**
**పరువెత్తు మెఱుపు గర్భములలోన**
**హాయిగ బవ్వళించి బ్రహ్మాండములను**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**బల్కరించుచున్న దివ్యస్వరూప !**
**హృదయమును జీల్చి పూజలర్పించుకొందు**
**నందుకొనిపొమ్ము, వ్యవధి వేదనకరమ్ము.**

సర్వాంతర్యామి అయిన భగవంతుడు సర్వప్రపంచ బాంధవులైన సూర్యచంద్రుల్లో, మలయ మారుతంలో, విద్యుల్లతల గర్భంలో దాగివున్నాడనే ఊహ కవితాహృదయం మాత్రమే గ్రహించగలదు.

జీవాన్ని కొనసాగిస్తూ అంధకారమయమైన ప్రపంచానికి కాంతి కిరణాన్ని ప్రసాదించే ప్రపంచ జ్యోతిలో దేవుడు పవళించినాడట. అలాగే నిండు పున్నమికాంతి మహాకవి కావ్యాలలో దర్శనమిచ్చే దైవలక్షణాలు. ధరహాస చంద్రికలో, పూలమొక్కలతో ఊసులాడి పరిమళాన్ని మోసికొనివచ్చి మానవాళిహాయిని, చేలో మోదాన్ని కలిగించే పిల్లగాలిలో, నీలిమేఘాల గర్భాన్ని చీల్చుకొని పరతెంచు మెరుపు కాంతిలో పవళించి, బ్రహ్మాండ ఖండాన్ని పలుక రిస్తున్నాడు. 'అంటే నేనున్నాను సుమా' అని మందమతి లోకాన్ని హెచ్చరిస్తున్నాడన్నమాట. అవిరళంగా మానవజాతి శ్రేయోభిలాషను, సృష్టించి కృషి చేస్తున్న 'స్వామీ ! నీకివ్వడానికి నా దగ్గరేమున్నది ? హృదయమును జీల్చి పూజ లర్పించుకొందు. అందుకొని పొమ్ము. వ్యవధి లేదనకరమ్ము'' అని తనభక్తి హృదయం పొంగిపొరలుతున్నట్లు ఆహ్వానించాడు.

క్రీస్తు చరిత్ర కావ్యంలో యేసుప్రభువు జన్మించిన సందర్భంలో ప్రకృతి పులకింతను హృద్యంగా వర్ణించాడు.

**అంధకారము గుండియలమీద కాలూని**
**పకపక నవ్వె నంబరతలంబు**
**వలపులతల్లి ఔక్కల ముసుంగెడలించి**
**కిలకిలనవ్వె రాచిలుకకూన**
**అరవిచ్చు రేకల చిరునవ్వు లొలికించి**
**పూదోట లాసవపూజ సల్పె**
**మలయజంబలది దిగ్వలయాంగనలతోడ**
**కొదమ తుమ్మెద గుసగుసలు వోయె**
**ఇహము పరము రూపమెత్తిన ఆనంద**
**పుంజమయ్యే, ప్రకృతి పులకరించే**
**సిరులుదొరగి మోక్ష సింహాసనమువీడి**
**ప్రభువు భూమిమీద పాదమూన**

యేసుక్రీస్తు పుట్టక పూర్వం భూమిపై ఉన్నదంతా అంధకారమే. అంధకారపు గుండె యెరూషలేము నగరం. దానిగుండెల మీద కాలూనుట అంబరతలానికి ఆనందమై పకపక నవ్వింది. యేసుక్రీస్తు పుడమిపైగల అంధకారాన్ని పారద్రోల దానికి కాలూనడం చేత ఇహపరాలకు ఆనందం కలిగింది. ఈ పద్యంలో కవి ప్రయోగించిన 'వలపులతల్లి', 'రాచిలుక కూన'', ''అరవిచ్చు రేకుల చిరునవ్వు' 'ఆసన పూజ' ప్రభువుకు ప్రకృతిమాత చేకూర్చిన గౌరవ చిహ్నాలుగా చిత్రీకరించారు జాషువా.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

**ముగింపు:-**

జాషువా కవిత్వంలో ఏ అంశాన్ని పద్యీకరించినా ఆయన ప్రకృతి పరిశీలనా కాంక్ష కన్పిస్తుంది. కొన్ని ప్రకృతి రహస్యాలు జాషువా కావ్యాలలో తప్ప ఇతరేతరంగా కన్పించవని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు:-**

**1)** గబ్బిలం - గుఱ్ఱం జాషువా

**2)** ముసలమ్మ మరణం - గుఱ్ఱం జాషువా

**3)** క్రీస్తు చరిత్ర - గుఱ్ఱం జాషువా

**4)** ఫిరదౌసి - గుఱ్ఱం జాషువా